

పేదరిక నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి ప్రియాంక

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- న్యాయమూర్తి ప్రియాంక

కూకట్‌పల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): చదువుకు పేదరికం అడ్డుకాదని, విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి ప్రియాంక అన్నారు. మూసాపేటలోని పంచశీల పాఠశాలలో మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదరిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పేదరిక నిర్మూలన అంశంతో పాటు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సదస్సులో సుమారు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లావణ్య, నటరాజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషించాలి



ఈశ్వరయ్యను శాలువాతో సత్కరిస్తున్న శివప్రసాద్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో కమ్యూనిస్టు పార్టీలు కీలక పాత్ర పోషించాలని సీపీఐ కేపీహెచ్‌బీ డివిజన్ ఇన్‌చార్జి శివప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన గుజ్జుల ఈశ్వరయ్యను శనివారం విజయవాడలో కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కనీసం ఐదుగురు ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించేలా పార్టీని బలోపేతం చేయాలని ఈశ్వరయ్య శివప్రసాద్‌కు సూచించారు.

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడొచ్చు

- మూసాపేట పీహెచ్‌సీ వైద్యాధికారి డా.సంధ్య

కూకట్‌పల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): గుండెపోటుకు గురైన వ్యక్తికి సకాలంలో సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని మూసాపేట పీహెచ్‌సీ వైద్యాధికారి డా. సంధ్య అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ, "గుండెపోటుకు గురైన వ్యక్తిని చదునైన ప్రదేశంలో వెల్లకిలా పడుకోబెట్టాలి. సీపీఆర్ చేసే వ్యక్తి చేతులు నిటారుగా ఉంచి బాధితుడి ఛాతిని వేగంగా నొక్కాలి. ముక్కు మూసి నోటి ద్వారా శ్వాస అందించాల"ని ఆమె సూచించారు.



అంబులెన్స్‌లో మహిళను తీసుకెళ్తున్న సీవో మురళి

అనాథ మహిళ.. హోమ్‌కు తరలింపు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్ డివిజన్‌కు చెందిన ఓ అనాథ మహిళను అధికారులు ఉప్పల్‌లోని అమన్ వేదిక అర్బన్ హోమ్ లెస్ షెల్టర్ ఫర్ ఉమెన్‌కు తరలించారు. బాలాజీనగర్ డివిజన్ అశోకా వన్ మాల్ వద్ద ఓ మహిళ ఉంటోంది. మూసాపేట్ సర్కిల్ యూసీడీ పీవో ఉమా ఆదేశాల మేరకు సీవోలు మురళి, కిషోర్, ఇందిరలు ఆ ప్రాంతంలో పర్యటించి అనాథగా ఉన్న మహిళను లక్ష్మి(50)గా గుర్తించారు. శనివారం వెంటనే అంబులెన్స్ ద్వారా అమన్ వేదిక అర్బన్ హోమ్ లెస్ షెల్టర్ ఫర్ ఉమెన్‌కు తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఆర్పీలు అరుణ, జగదేవి, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్టెప్పులు అదరహో..!



కూకట్‌పల్లిలోని ఓ మాల్‌లో నగరంలోని ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు శనివారం 'మొబైల్ అడిక్షన్' అనే అంశంపై నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరి ఆకట్టుకున్నాయి. మొబైల్ వాడకం వల్ల కలిగే అనార్థాలపై ఫ్లాష్‌మాబ్ స్టెప్పులు అదరహో అనిపించాయి.

- కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి)

పేదల మేలు కోసం సహకారం : తలసాని

అమీర్‌పేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పేదల మేలు కోసం చేపట్టే కార్యక్రమాలకు తన సంపూర్ణ సహాయ, సహకారాలు ఉంటాయని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శనివారం సనత్‌నగర్‌లోని ఆదిత్య నగర్ కమ్యూనిటీహాల్‌లో శ్రీ మాతా సేవా సమితి ఆధ్వర్యంలో పలువురికి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షురాలు కుసుమ విజయ, నాయకులు రాజేష్ ముదిరాజ్, షాబాద్ శ్రీనివాసరావు, సమితి సభ్యులు రమాదేవి, శోభ, రాధిక, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా పార్కుల నిర్వహణ

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన వైనం
- వెలగని విద్యుత్ దీపాలు
- తిష్టవేస్తున్న పోకిరీలు
- పార్కుల్లోకి వెళ్లేందుకు భయపడుతున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు



ఎంఐజీ కాలనీలోని ఓ పార్కు

భెల్‌కాలనీ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) బెల్ ఎంఐజీకాలనీలోని పార్కులు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. పార్కులపై నిఘా లేకపోవడం, గస్తీలు నిర్వహించకపోవడంతో పట్ట పగలే అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలయ్యాయి. పగటిపూటే పార్కుల్లో మద్యం, గంజాయి తాగుతూ పోకిరీలు ఇక్కడే తిష్ట వేస్తుండడంతో పార్కులకు రావాలంటే కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. భారతీనగర్ డివిజన్ పరిధిలో అతి పెద్ద పార్కులున్న కాలనీగా ఎంఐజీ గుర్తింపు పొందినప్పటికీ నిర్వహణ సరిగా లేదు. ఎంఐజీకాలనీ ఫేజ్-1లో ప్రజల అహ్లాదం కోసం లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేస్తున్న పార్కుల నిర్వహణ అధ్వానంగా మారింది. విద్యుత్ దీపాలు లేకపోవడం, చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన క్రీడా పరికరాలు పూర్తిగా విరిగిపోవడంతో పార్కులకు వచ్చేవారి సంఖ్య నానాటికీ తగ్గుముఖం పడుతోంది. పార్కులను అభివృద్ధి చేయాలని కాలనీవాసులు ఎన్నిసార్లు నాయకులకు, అధికారులకు విన్నవించుకున్నప్పటికీ కనీస స్పందన కరువైందని పలువురు వాపోతున్నారు.

వెలగని విద్యుత్ దీపాలు..

దీంతో ప్రజలకు ఆహ్లాదాన్ని అందించాల్సిన పార్కులు అలంకార ప్రాయంగా మారాయి. పచ్చదనంతో కళకళలాడుతున్న పార్కుల్లో అడుగు పెట్టాలంటే కాలనీ వాసులు జంకుతున్నారు. ఎక్కడ చూసినా పాముల సంచారం, చెట్ల పొదల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుండడం ఇందుకు ప్రధాన కారణం. పార్కుల్లో కనీసం ఒక్క విద్యుత్ దీపం సైతం వెలగకపోవడంతో కొద్దిపాటి చీకటి పడితే పోకిరీలు చేరి స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కాలనీలోని ఫోర్త్ బ్యాచ్ వద్ద ఉన్న పార్కు, జి పార్కు, సొసైటీ కార్యాలయం వెనుక గల పార్కుల్లో ఒక్క విద్యుత్ దీపం సైతం లేకపోవడంతో స్థానికులు వెళ్లాలంటేనే జంకుతున్నారు. మరోవైపు పాముల సంచారం అధికంగా ఉండడంలో పార్కులకు రావాలంటే ప్రజలు జంకుతున్నారు. ప్రధాన పార్కుల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి సుందరీకరణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అభ్యర్థులు ఈసీ నిబంధనలు పాటించాలి

- సంజీవ్‌కుమార్‌లాల్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అభ్యర్థులు కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలను తప్పక పాటించాలని వ్యయ పరిశీలకుడు సంజీవ్‌కుమార్ లాల్ అన్నారు. శనివారం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అభ్యర్థులతో కలిసి వ్యయ పరిశీలకులు సమావేశం నిర్వహించారు. ప్రతీ అభ్యర్థి ఖర్చు గరిష్ఠ పరిమితి రూ.40 లక్షలు అని తెలిపారు. ఖర్చులకు సంబంధించి అభ్యర్థులు డాక్యుమెంటేషన్ చేసుకోవాలన్నారు. ఖర్చుల వివరాలు నిర్ధిష్ఠ గడువులోపు ఎన్నికల సంఘానికి సమర్పించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా స్వరూపానందేంద్ర జన్మదిన వేడుకలు

చందానగర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి జన్మదినాన్ని శనివారం చందానగర్ శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి స్వామి ఆలయంలో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు మురళిధర్‌శర్మ, కమిటీ సభ్యుడు చంద్రశేఖర్ తదితరుల పాల్గొన్నారు.

పోలీసులకు ఫిట్‌నెస్ తప్పనిసరి

- ఏసీపీ నరేశ్‌రెడ్డి



సీపీఆర్ విధానంపై పోలీసులకు అవగాహన కల్పిస్తున్న ఏసీపీ నరేశ్‌రెడ్డి

బాలానగర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతలను కాపాడే పోలీసులకు ఫిట్‌నెస్ చాలా అవసరమని బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డి అన్నారు. శనివారం బాలానగర్ హెచ్‌ఏఎల్ గ్రౌండ్‌లో బాలానగర్, సనత్‌నగర్, జీడిమెట్ల, జగద్గిరిగుట్ట పోలీసులకు పిజికల్ ట్రైనింగ్ పెరేడ్‌లో ఆరోగ్యం, ఫిట్‌నెస్, అనుమానితులు, నేరస్థులను ఎలా గుర్తించాలి, అనుకొని ప్రమాదంలో ఎవరైనా గుండెపోటుతో మరణిస్తే వారికి సీపీఆర్ ఎలా చేయాలనే అంశాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ సీఐ నర్సింహారాజు, జీడిమెట్ల, సనత్‌నగర్, జగద్గిరిగుట్ట డీఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.





భారీ వర్షానికి జలమయమైన బాలానగర్ రహదారులు

దంచికొట్టిన వాన

- రోడ్లన్నీ జలమయం
- ఇబ్బంది పడిన వాహనదారులు

బాలానగర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): బాలానగర్‌లో శనివారం వర్షం దంచి కొట్టింది. వర్షం కారణంగా రోడ్లన్ని పూర్తిగా జలమయమయ్యాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎండగా ఉన్న వాతావారణం ఒక్కసారిగా మారిపోయి కుండపోత వర్షం కురిసింది. దీంతో బాలానగర్, ఓల్డుబోయినపల్లి, ఫతేనగర్ ప్రధాన రహదారులు అంతర్గత రోడ్లన్ని పూర్తిగా జలమయమయ్యాయి. శనివారం నాగుల చవితి కావడంతో పుట్టలో పాలు పోసి వస్తున్న మహిళలు కూడా వర్షంలో తడుస్తూ ఇబ్బంది పడ్డారు.

మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

- వినియోగంతో కలిగే నష్టాలను వివరించిన పోలీసులు
- నిర్మూలనకు సహకరించాలని సూచన



మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే నష్టాలపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న పోలీసులు

గచ్చిబౌలి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లోని సంస్కృతి పాఠశాలలో గచ్చిబౌలి పోలీసులు మత్తు పదార్థాలు, డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల నివారణకు విద్యార్థుల మద్దతు అవసరమని, వారు తలచుకుంటే మత్తు పదార్థాలు సరఫరా చేసే ముఠాలను పట్టుకుని శిక్షించవచ్చని పోలీసులు పేర్కొన్నారు. కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలోని సంస్కృతి పాఠశాలలో డ్రగ్స్ వినియోగం వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం పోలీసులు మాట్లాడుతూ.. డ్రగ్స్ వినియోగం నగరంలో వేగంగా విస్తరిస్తుందని, దానిని అరికట్టేందుకు విద్యార్థులు సహకరించాలని కోరారు. సామాజిక బాధ్యతగా భావించి విద్యార్థులు తమకు సహకరించాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వారికి వివరించారు. కార్యక్రమంలో గచ్చిబౌలి సబ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, పాఠశాల చైర్మన్ మంగళారపు లక్ష్మణ్, ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా కొండాపూర్‌లోని 8వ బెటాలియన్ సిబ్బంది బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శారద పాఠశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. బెటాలియన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

రాయదుర్గం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైందని, భావి భారత పౌరులను తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయులకే ఉందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామలాదేవి ఉద్యోగ విరమణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శ్యామలాదేవిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ.. 36 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఆమె చేసిన కృషిని కొనియాడారు. ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారన్నారు. పాఠశాల ఇన్‌చార్జి సరిత, ఉన్నత పాఠశాల హెచ్ఎం రాజశేఖర్‌రెడ్డి, రంగారెడ్డి పీఆర్టీయూ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు హనుమంతు, ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 25, వంకాయ 35, బెండకాయ 35, పచ్చిమిర్చి 30, బజ్జిమిర్చి 28, కాకరకాయ 38, బీరకాయ 32, క్యాబేజీ 23, బీన్స్ 60, క్యారెట్ 55, గోబిపువ్వు 23, దొండకాయ 35, చిక్కుడు కాయ 65, గోరుచిక్కుడు 50, బీట్‌రూట్ 55, క్యాప్సికం 60, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ 18, కంద 35, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 24, అరటికాయ 10-11, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 45, గుమ్మడి కాయ 40, నిమ్మకాయలు 20-24, మునగకాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండుమిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 80. పైన పేర్కొన్న ధరలు ఆదివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

భవనం పైనుంచి జారిపడి సెంట్రింగ్ కార్మికుడి మృతి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు సెంట్రింగ్ కార్మికుడు మృతి చెందిన సంఘటన శంషీగూడ పరిధి ఇందిరాహిల్స్‌లో జరిగింది. కూకట్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా మిట్టపల్లి మండలం రఘునాథపాలెంకు చెందిన దేవరబాబు ఈస్టర్ (40) బతుకుదెరువు కోసం బాచుపల్లిలో ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. వారం రోజులుగా ఇందిరాహిల్స్‌లో సెంట్రింగ్ పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో నాలుగో ఫ్లోర్ నుంచి జారి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ట్రావెల్ బస్సును తనిఖీ చేస్తున్న ఎంవీఐ శ్రీనుబాబు

ట్రావెల్ బస్సులపై ప్రత్యేక తనిఖీ.. ఒకటి సీజ్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ చౌరస్తాలో ప్రయివేటు ట్రావెల్ బస్సులను శనివారం రవాణాశాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. కర్నూలు వద్ద వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈమేరకు మేడ్చల్ డీటీవో ఆదేశాల మేరకు కూకట్‌పల్లి ఆర్టీఏ కార్యాలయం ఎంవీఐ శ్రీనుబాబు ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. కావేరి ట్రావెల్స్ బస్సులో అగ్నిమాపక పరికరాలు, డ్రైవర్స్ యూనిఫాం, పొల్యూషన్ సర్టిఫికెట్, హేమర్ లేకపోవడాన్ని గుర్తించి సదరు బస్సును సీజ్ చేశారు అలాగే ఎస్‌కేఎస్ ట్రేడర్స్ బస్సులో రెండో డ్రైవర్ లేకపోవడంపై కేసు నమోదు చేసి రూ.4వేలు జరిమానా విధించారు. ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేయాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎంవీఐ శ్రీనుబాబు హెచ్చరించారు.

ఎంపీ ఈటలకు ఫిర్యాదు



బాలానగర్ ఐడీపీఎల్ భూములను ఆక్రమించి మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కవిత, ఆమె భర్త అనిల్‌కుమార్ సాగిస్తున్న భూకబ్జాలపై స్థానికులు కొందరు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కూకట్‌పల్లి తహసీల్దార్ పరిధిలోని బాలానగర్ సమీపంలో ఉన్న ఐడీపీఎల్‌కు చెందిన సర్వే నంబర్ 210/4లో సుమారు 2వేల కోట్ల రూపాయల విలువ చేసే సుమారు 20 ఎకరాల భూమిలో ఓవర్ ల్యాప్ భూసర్వే నంబర్ల ఆధారంగా భారీ నిర్మాణాలు చేపట్టి ప్లాట్లు కట్టి అమ్మకాలు మొదలు పెట్టారని వారు ఎంపీకి విన్నవించారు.

- బాలానగర్, (ఆంధ్రజ్యోతి)

బోరబండ ఎంఎంటీఎస్ రైల్వే సమాచారం

అల్లాపూర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదరాబాద్, ఫలక్‌నుమా (వయా సికింద్రాబాద్) వైపునకు వెళ్లే రైల్వే సమాచారాన్ని అధికారులు శనివారం వెల్లడించారు. ++ గుర్తు కలిగినవి సోమవారం నుంచి శుక్రవారం వరకు, && గుర్తు కల్గినవి కొత్తగా, అంటే ఏప్రిల్ 20 నుంచి పునరుద్ధరించినవి. %% గుర్తు కలిగిన రైలు ఘట్‌కేసర్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. cc గుర్తు కలిగిన రైలు మేడ్చల్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. రైలు రద్దు, సమయసూచికలో మార్పులకు స్టేషన్‌లో సంప్రదించాలని చెప్పారు.

లింగంపల్లి:
ఉదయం 05:57,06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 08:49%% 09:02, 09:22cc, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12, మధ్యాహ్నం 12:01&&
సాయంత్రం 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 19:22, 19:15++, రాత్రి 20:11, 20:22, 20:42++, 21:02, 21:07, 21:41&&, 21:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++, అర్ధరాత్రి 00:17

ఫలక్‌నుమా:
ఉదయం 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&
సాయంత్రం 16:31++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 19:36, రాత్రి 20:11&&, 20:16++, 21:41, 21:51, 22:29, 22:36(సికింద్రాబాద్ వరకు)&&, 23:05++, 23:40

హైదరాబాద్‌కు:
ఉదయం 07:20, 08:15, 10:05
సాయంత్రం 16:20++&&, 17:30, 19:10, రాత్రి 20:13, 29:25

మేడ్చల్‌కు: ఉదయం 10:26, సాయంత్రం 18:46

ఘట్‌కేసర్‌కు: సాయంత్రం 17:36

సమస్యల వలయంలో బాలయ్యనగర్

- చినుకు పడితే చిత్తడిగా మారుతున్న రహదారులు
- రోడ్లపై పారుతున్న మురుగు
- అధికారుల చుట్టూ తిరిగినా ప్రయోజనం శూన్యం



బాలయ్యనగర్‌లో ఇళ్ల ముందు చేరిన వర్షపు నీరు

గాజులరామారం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): చినుకు పడిందంటే బస్తీలో రోడ్లన్నీ చిత్తడిగా మారుతున్నాయి. ప్రజలు ఇళ్ల నుంచి అడుగు తీసి అడుగు వేయలేని దుస్థితి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గాజులరామారం డివిజన్‌లోని బాలయ్యనగర్ 15 ఏళ్లుగా సమస్యల వలయంలో సతమతమవుతోంది. బస్తీ వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని బస్తీ అసోసియేషన్ సభ్యులు అధికారులు, నాయకుల చుట్టూ తిరిగి వినతి పత్రాలు సమర్పించినా ప్రయోజనం ఉండటం లేదు. బస్తీలో సుమారు 4 వందల కుటుంబాలు, వెయ్యికి పైగా జనాభా ఉన్నా.. వారికి రోడ్లు, డ్రైనేజీ వంటి కనీస సదుపాయాలు కల్పించడంలో అధికారులు అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ బస్తీలో ఎక్కువగా పేదలు నివసిస్తున్నారు. చాలా మంది రోజువారీ కూలీలే. ఉదయం పనులకు వెళ్లి, సాయంత్రం ఇంటికి వచ్చే వీరు రోడ్లు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు వివిధ పార్టీల నాయకులు వచ్చి 'తమ పార్టీకే ఓటు వేయండి.. మీ బస్తీలో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం' అని హామీ ఇచ్చి వెళ్తారు తప్ప గెలిచాక తమ బస్తీ వైపు కన్నెత్తి చూడటం లేదని, వారిని కలిసి వినతి పత్రాలు సమర్పించినా ఎటువంటి ప్రయోజనం కనిపించడం లేదని బస్తీవాసులు చెప్తున్నారు. ప్రజావాణిలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో ప్రజలు సంవత్సరాలుగా ప్రధాన, అంతర్గత రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు.



బయటకు వెళ్లలేక పోతున్నాం

వర్షం వస్తే రోడ్లపై బురద ఉంటోంది. దీంతో ఇంటి నుంచి రోడ్డుపైకి వెళ్లలేకపోతున్నాం. చిన్న పిల్లలు రోడ్డుపై జారి పడుతున్నారు. అధికారులకు చెప్పినా ప్రయోజనం లేదు. - **చిన్న, బాలయ్యనగర్**



డ్రైనేజీ నిర్మించాలి

ఇళ్ల చుట్టూ మురుగు నీరు ఉంటోంది. దుర్వాసనతో ఇళ్లలోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది, అధికారులు బస్తీలో రోడ్లు, డ్రైనేజీ పైప్‌లెన్లు నిర్మించాలి.

- **కళావతి, బాలయ్యనగర్**

వర్షపు నీటిలో కలుస్తున్న డ్రైనేజీ

బస్తీలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇళ్ల నుంచి వెలువడిన నీరు రోడ్డుపై పారి దుర్వాసన వెదజల్లుతోంది. వర్షం వస్తే ఆ నీటితో కలిసి 10,15 రోజులు రోడ్లపైనే మురుగు దర్శనం ఇస్తోంది. ఈ పరిస్థితుల్లో చిన్న పిల్లలు, పెద్దలు బస్తీలోని రోడ్లపై నడవాలంటే భయపడుతున్నారు. రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులు జారి పడి పడుతున్నారు. ఈ రోడ్లపై నీరు నిల్వ ఉండటంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది జనం మలేరియా, డెంగీ వంటి వ్యాధుల బారిన పడుతున్నారు.

శ్మశానవాటికకు వెళ్లేది ఎలా?

బస్తీలో ఎవరైనా వ్యక్తులు మరణిస్తే ఈ రోడ్డు సమీపంలో ఉన్న శ్మశాన వాటికకు తీసుకెళ్లాల్సి ఉంటుంది. రోడ్లు బురదమయంగా ఉండటంతో మృతదేహాన్ని తరలించే సమయంలో చాలా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.



శ్యామలాదేవిని సన్మానిస్తున్న మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

రాయదుర్గం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైందని, భావి భారత పౌరులను తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయులకే ఉందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామలాదేవి ఉద్యోగ విరమణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శ్యామలాదేవిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ.. 36 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఆమె చేసిన కృషిని కొనియాడారు. ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి సరిత, ఉన్నత పాఠశాల హెచ్ఎం రాజశేఖర్‌రెడ్డి, రంగారెడ్డి పీఆర్టీయూ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు హనుమంతు, ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



లక్ష్మీగణపతి ఆలయంలో స్వరూపానందేంద్ర సరస్వతి చిత్రపటానికి పూజలు చేస్తున్న భక్తులు

ఘనంగా స్వరూపానందేంద్ర జన్మదిన వేడుకలు

చందానగర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి జన్మదినాన్ని శనివారం చందానగర్ శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి స్వామి ఆలయంలో నిర్వహించారు. గురు వందనం, పాదపూజ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు మురళీధర్‌శర్మ, కమిటీ సభ్యుడు చంద్రశేఖర్ తదితరుల పాల్గొన్నారు. అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ షిరిడీ సాయిబాబా ఆలయంలో స్వరూపా నందేంద్ర సరస్వతి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామివారి చిత్రపటానికి పూజలు చేశారు.

ఎక్కడి సమస్యలు అక్కడే..!



దీప్తిశ్రీ నగర్ చౌరస్తాలో ఉన్న మట్టికుప్పలు

మియాపూర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ దీప్తిశ్రీనగర్ కాలనీ చౌరస్తా మూడు రోడ్ల కూడలిలో రోడ్డు, డ్రైనేజీ పనులు పూర్తి చేసినా మట్టి కుప్పలు తొలగించలేదు. మరో పక్క దీప్తిశ్రీనగర్, శాంతినగర్, ఎంఏనగర్‌కు వెళ్లే రహదారి డ్రైనేజీ పైపులైను పనులు 6 నెలలుగా కొనసాగుతున్నాయి. రేగులకుంట చెరువు ధర్మపురిక్షేత్రం రోడ్డులో మోకాళ్ల లోతు గుంతలు ఏర్పడి ఏడాది గడిచినా మరమ్మతులు చేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించిన పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



గుంతలమయంగా ఉన్న రేగులకుంట ధర్మపురిక్షేత్రం రోడ్డు



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో పుట్టకు పాలు పోసి పూజలు చేస్తున్న భక్తులు



కంచి కామాక్షి ఆలయంలో పూజలు చేసిన భక్తులు



పీజేఆర్ ఎన్‌క్లేవ్ అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలోని పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు

వైభవంగా నాగుల చవితి వేడుకలు

కుటుంబ సమేతంగా ఆలయాలకు తరలిన భక్తులు.. పుట్టల్లో పాలు పోసి నాగ దేవతకు ఘనంగా పూజలు

చందానగర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): నాగుల చవితి పర్వదినాన్ని పురష్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలో శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు ఆలయాల్లో, పుట్టలకు కుటుంబ సమేతంగా విశేష పూజలు చేశారు. పీజేఆర్ ఎన్‌క్లేవ్ జగద్రక్షక శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప ఆలయంలోని నాగదేవతకు పంచామృతాభిషేకాలు, అర్చనలు, హోమాలు చేశారు. అనంతరం సమీపంలోని పుట్ట వద్ద పూజలు చేసి పాలు పోశారు. శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో, శాంతినగర్ నాగ దేవత ఆలయంలో, చందానగర్ వెంకటేశ్వరస్వామి ఆలయంలోని నాగ దేవతలకు, రెడ్డికాలనీ రామాలయంలో నాగదేవతలకు, హుడాకాలనీ,తారానగర్ శివాలయాల్లో పుట్టల వద్ద భక్తులు పూజలు చేశారు.

భెల్ టౌన్‌షిప్, ఎంఐజీకాలనీల పరిధిలో..

భెల్‌కాలనీ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): నాగుల చవితి పర్వదినం సందర్భంగా శనివారం భెల్ టౌన్‌షిప్, ఎంఐజీకాలనీ, శివారు ప్రాంతాల్లో నాగుల చవితి పూజలు ఘనంగా జరిగాయి. టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర, యేగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణలోని పుట్ట వద్ద మహిళలు పెద్ద ఎత్తున పూజలు చేశారు. చందానగర్‌లోని వేముకుంట మహాశక్తి లలితాపోచమ్మ తల్లి దేవాలయంలో నాగుల చవితి సందర్భంగా నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు జరిగాయి. దేవాలయ ట్రస్టీ, మాజీ కౌన్సిలర్ గుర్రపు రవీందర్‌రావు ఆధ్వర్యంలో అమ్మవారికి హోమం నిర్వహించి దేవాలయ ప్రాంగణంలోని పుట్ట వద్ద చవితి పూజలు నిర్వహించారు.



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

బాలాజీ ఆలయంలో..

గచ్చిబౌలి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి బాలాజీ ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భవనం పైనుంచి జారిపడి సెంట్రింగ్ కార్మికుడి మృతి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు సెంట్రింగ్ కార్మికుడు మృతి చెందిన సంఘటన శంషీగూడ పరిధిలోని ఇందిరాహిల్స్‌లో జరిగింది. కూకట్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా మిట్టపల్లి మండలం రఘునాథపాలెంకు చెందిన దేవర బాబు ఈస్టర్ (40) బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి బాచుపల్లిలో ఉంటున్నాడు. వారం రోజులుగా ఇందిరాహిల్స్‌లో సెంట్రింగ్ పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం నాలుగో ఫ్లోర్ నుంచి జారి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి

- వ్యయ పరిశీలకులు సంజీవ్‌కుమార్ లాల్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థులు కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలను తప్పక పాటించాలని వ్యయ పరిశీలకుడు సంజీవ్‌కుమార్ లాల్ అన్నారు. శనివారం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అభ్యర్థులతో కలిసి వ్యయ పరిశీలకులు సమావేశం నిర్వహించారు. ప్రతీ అభ్యర్థి ఖర్చు గరిష్ఠ పరిమితి రూ.40 లక్షలు అని తెలిపారు. ఖర్చులకు సంబంధించి అభ్యర్థులు డాక్యుమెంటేషన్ చేసుకోవాలన్నారు. ఖర్చుల వివరాలు నిర్దిష్ట గడువులోపు ఎన్నికల సంఘానికి సమర్పించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

- వినియోగంతో కలిగే నష్టాలను వివరించిన పోలీసులు
- నిర్మూలనకు సహకరించాలని సూచన

గచ్చిబౌలి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లోని సంస్కృతి పాఠశాలలో గచ్చిబౌలి పోలీసులు మత్తు పదార్థాలు, డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల నివారణకు విద్యార్థుల మద్దతు అవసరమని, వారు తలచుకుంటే మత్తు పదార్థాలు సరఫరా చేసే ముఠాలను పట్టుకుని శిక్షించవచ్చని పోలీసులు పేర్కొన్నారు. కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలోని సంస్కృతి పాఠశాలలో డ్రగ్స్ వినియోగం వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం పోలీసులు మాట్లాడుతూ.. డ్రగ్స్ వినియోగం నగరంలో వేగంగా విస్తరిస్తుందని, దానిని అరికట్టేందుకు విద్యార్థులు సహకరించాలని కోరారు. సామాజిక బాధ్యతగా భావించి విద్యార్థులు తమకు సహకరించాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వారికి వివరించారు. కార్యక్రమంలో గచ్చిబౌలి సబ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, పాఠశాల ఛైర్మన్ మంగళారపు లక్ష్మణ్, ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా కొండాపూర్‌లోని 8వ బెటాలియన్ సిబ్బంది బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శారద పాఠశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే నష్టాలపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న పోలీసులు



పేదరిక నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి ప్రియాంక

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- న్యాయమూర్తి ప్రియాంక

కూకట్‌పల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): చదువుకు పేదరికం అడ్డుకాదని, విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి ప్రియాంక అన్నారు. మూసాపేటలోని పంచశీల పాఠశాలలో మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పేదరిక నిర్మూలన అంశంతో పాటు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సదస్సులో సుమారు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లావణ్య, నటరాజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా మహిళల రాత్రి పరుగు

- భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలు

రాయదుర్గం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్(ఎస్‌సీఎస్‌సీ) సహకారంతో శనివారం రాత్రి గచ్చిబౌలిలో 'స్టార్‌లైట్ స్ట్రైడ్స్-ఉమెన్స్ నైట్‌రన్-2025' నిర్వహించారు. ఈ పరుగులో 1100 మందికి పైగా మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళల భద్రత డీసీపీ సృజన, కళామందిర్ డైరెక్టర్ కల్యాణ్, హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ హాజరై రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌సీఎస్‌సీ తరఫున 20 మంది శిక్షణ పొందిన ట్రాఫిక్ మార్షల్స్‌ను నియమించి సురక్షిత, సమన్వయంతో కూడిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ సృజన మాట్లాడుతూ.. మహిళలకు మాత్రమే ప్రత్యేకంగా నిర్వహించిన ఈ రాత్రి పరుగులో ఇంతమంది పాల్గొనడం ప్రేరణనిచ్చే విషయమన్నారు. మహిళలు కూడా శక్తితో పరిగెత్తగలరన్నారు. ఈ కార్యక్రమం నిర్వాహకులను ఆమె అభినందించారు. మూడు రకాల 10కె, 3కె టైమ్డ్ రన్, 5కె ఫన్ రన్‌లో అన్ని వయస్సుల మహిళలు పాల్గొన్నారు. గిఫ్ట్ ఏ రన్ అనే సామాజిక కార్యక్రమం కింద నిర్మాణ్ వంటి ఎన్జీవోల నుంచి వచ్చిన మహిళలకు 30 ఉచిత నమోదు అవకాశాలు కల్పించారు.



రన్‌లో పాల్గొన్న మహిళలు

కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందే

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

బోరబండ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పాలనలో ప్రజా సంక్షేమం పట్టని కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకటేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. మార్పు అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో ఏ మార్పూ రాలేదని ఆయన ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా రహ్మత్ నగర్ డివిజన్ బ్రహ్మశంకర్‌నగర్, ఓంనగర్, ఎన్ఎస్‌బీ నగర్, కార్మికనగర్ బస్తీల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శనివారం ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌లో మజ్లిస్ పరోక్షంగా పెత్త నం చెలాయించాలని చూస్తోందని విమర్శించారు. అందుకే మజ్లిస్‌కు చెందిన అభ్యర్థి కాంగ్రెస్ తరఫున బరిలో నిలిచారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు బీజేపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్ర మంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు టి.లక్ష్మణ్, పార్టీ సీనియర్ నాయకులు దర్శనం నాగేశ్వరరావు, సముద్రాల మల్లేష్‌గుప్తా, మహేష్, భరత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బస్సును తనిఖీ చేస్తున్న ఎంవీఐ శ్రీనుబాబు

ప్రైవేట్ బస్సుల తనిఖీలు.. ఒకటి సీజ్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ చౌరస్తాలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను శనివారం రవాణాశాఖ అధికారులు తనిఖీ చేశారు. కర్నూలు సమీపంలో వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ మేరకు మేడ్చల్ డీటీవో ఆదేశాల మేరకు కూకట్‌పల్లి ఆర్టీఏ కార్యాలయం ఎంవీఐ శ్రీనుబాబు ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. కావేరి ట్రావెల్స్ బస్సులో అగ్నిమాపక పరికరాలు, డ్రైవర్స్ యూనిఫాం, పొల్యూషన్ సర్టిఫికెట్, హేమర్ లేకపోవడాన్ని గుర్తించి సదరు బస్సును సీజ్ చేశారు. అలాగే ఎస్‌కేఎన్ ట్రేడర్స్ బస్సులో రెండో డ్రైవర్ లేకపోవడంపై కేసు నమోదు చేసి రూ.4వేల జరిమానా విధించారు. ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేయాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎంవీఐ శ్రీనుబాబు హెచ్చరించారు.

అస్తవ్యస్తంగా పార్కుల నిర్వహణ

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన వైనం
- వెలగని విద్యుత్ దీపాలు
- తిష్టవేస్తున్న పోకిరీలు
- పార్కుల్లోకి వెళ్లేందుకు భయపడుతున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు



ఎంఐజీ కాలనీలోని ఓ పార్కు

భెల్‌కాలనీ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): భెల్ ఎంఐజీకాలనీలోని పార్కులు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. పార్కులపై నిఘా లేకపోవడం, గస్తీలు నిర్వహించకపోవడంతో పట్ట పగలే అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలయ్యాయి. పగటిపూటే పార్కుల్లో మద్యం, గంజాయి తాగుతూ పోకిరీలు ఇక్కడే తిష్ట వేస్తుండడంతో పార్కులకు రావాలంటే కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. భారతీనగర్ డివిజన్ పరిధిలో అతి పెద్ద పార్కులున్న కాలనీగా ఎంఐజీ గుర్తింపు పొందినప్పటికీ నిర్వహణ సరిగా లేదు. ఎంఐజీకాలనీ ఫేజ్-1లో ప్రజల ఆహ్లాదం కోసం లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేస్తున్న పార్కుల నిర్వహణ అధ్వానంగా మారింది. విద్యుత్ దీపాలు లేకపోవడం, చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన క్రీడా పరికరాలు పూర్తిగా విరిగిపోవడంతో పార్కులకు వచ్చేవారి సంఖ్య నానాటికీ తగ్గుముఖం పడుతోంది. పార్కులను అభివృద్ధి చేయాలని కాలనీవాసులు ఎన్నిసార్లు నాయకులకు, అధికారులకు విన్నవించుకున్నప్పటికీ కనీస స్పందన కరువైందని పలువురు వాపోతున్నారు.

వెలగని విద్యుత్ దీపాలు..

దీంతో ప్రజలకు ఆహ్లాదాన్ని అందించాల్సిన పార్కులు అలంకార ప్రాయంగా మారాయి. పచ్చదనంతో కళకళలాడుతున్న పార్కుల్లో అడుగు పెట్టాలంటే కాలనీ వాసులు జంకుతున్నారు. ఎక్కడ చూసినా పాముల సంచారం, చెట్ల పొదల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుండడం ఇందుకు ప్రధాన కారణం. పార్కుల్లో కనీసం ఒక్క విద్యుత్ దీపం సైతం వెలగకపోవడంతో కొద్దిపాటి చీకటి పడితే పోకిరీలు చేరి స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కాలనీలోని ఫోర్త్ బ్యాచ్ వద్ద ఉన్న పార్కు, జి పార్కు, సొసైటీ కార్యాలయం వెనుక గల పార్కుల్లో ఒక్క విద్యుత్ దీపం సైతం లేకపోవడంతో స్థానికులు వెళ్లాలంటేనే జంకుతున్నారు. మరోవైపు పాముల సంచారం అధికంగా ఉండడంలో పార్కులకు రావాలంటే ప్రజలు జంకుతున్నారు. కాలనీలోని ప్రధాన పార్కుల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి సుందరీకణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద భారీగా చేరిన వరద నీరు



వర్షంలో తడుస్తూ వెళ్తున్న విద్యార్థులు



గచ్చిబౌలి ప్రాంతంలో రోడ్డుపైకి చేరిన వర్షపు నీరు

శేరిలింగంపల్లిలో భారీ వర్షం

- జలమయమైన రోడ్లు
- భారీగా స్తంభించిన ట్రాఫిక్
- ఇబ్బందులు పడిన ప్రజలు

గచ్చిబౌలి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో శనివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. సుమారు రెండు గంటల పాటు దంచికొట్టడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎండ కాస్తూనే ఒక్కసారిగా వర్షం కురవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. లింగంపల్లి అండర్ బ్రిడ్జి వద్ద, ఆలిండ్ పరిశ్రమ వద్ద, హైదరాబాద్ యూనివర్సిటీ, గచ్చిబౌలి స్టేడియం ముందు వరదనీరు చేరడంతో ట్రాఫిక్ స్తంభించింది. సుదర్శన్‌నగర్, మసీద్‌బండ, బయోడైవర్సిటీ, బొటానికల్ గార్డెన్, శ్రీరాంనగర్ ప్రాంతాల్లో వరద నీరు నిలవడంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడ్డారు.

ఇబ్బందులు పడిన విద్యార్థులు..

మియాపూర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మియపూర్, బొల్లారం రోడ్డు, జేపీనగర్, మయూరి నగర్, హఫీజ్ పేట, చందానగర్, లింగంపల్లి, సుదర్శన్ నగర్, కొండాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో శనివారం భారీ వర్షం కురిసింది. వరద నీరు భారీగా రోడ్లపైకి చేరింది. దీంతో ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్కూళ్లు ముగిసే సమయానికి వర్షం పడుతుండటంతో విద్యార్థులు తడుచుకుంటూనే ఇళ్లకు వెళ్లారు. నాగుల చవితి కావడంతో పూజలు చేసేందుకు ఆలయాలు, పుట్టల వద్దకు వెళ్లిన భక్తులు వర్షం కారణంగా కాస్త ఇబ్బందులు పడ్డారు.



సుదర్శన్ నగర్ మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న రోడ్డులో ప్రవహిస్తున్న వర్షపు నీరు

ట్రావెల్స్ బస్సులను నిరంతరం తనిఖీ చేయాలి

● డీటీఓకు సీపీఐ మేడ్చల్ జిల్లా శాఖ వినతి

కుత్బుల్లాపూర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను నిరంతరం తనిఖీ చేయాలని మేడ్చల్ జిల్లా సీపీఐ కార్యదర్శి ఉమామహేష్ యాదవ్ కోరారు. కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో ఆయన పార్టీ శ్రేణులతో శనివారం మేడ్చల్ జిల్లా రవాణా శాఖాధికారి రఘునందన్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కర్నూలు జిల్లాలో బస్సు ప్రమాద సంఘటన బాధాకరమన్నారు. ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరుగకుండా ట్రావెల్స్ యాజమాన్యాలను పిలిపించి అవగాహన కల్పించాలని, తప్పుడు ధ్రువపత్రాలు, నకిలీ లైసెన్సులతో బస్సులను నడుపుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఐ నాయకులు స్వామి, హరినాథ్, కిష్టయ్య, గోపి, తదితరులు పాల్గొన్నారు.



దుండిగల్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న గ్రీన్‌హిల్స్ కాలనీవాసులు

గ్రీన్‌హిల్స్ కాలనీ రోడ్డు ఏర్పాటుపై నిర్ణయం తీసుకోవాలి

● కాలనీవాసుల డిమాండ్

దుండిగల్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): తమ కాలనీలో సీసీ రోడ్డు వేయాలని దుండిగల్ మున్సిపల్ కార్యాలయంతో ఆరు మాసాలుగా తిరుగుతున్నా కమిషనర్, ఏఈలు పట్టించుకోవడం లేదంటూ బహదూర్‌పల్లిలోని గ్రీన్‌హిల్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులతో కలిసి శనివారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ప్రజల సమస్యలు పట్టించుకోని కమిషనర్ తమకు వద్దు అంటూ నినాదాలు చేశారు. గ్రీన్‌హిల్స్ కాలనీలో రోడ్డు వేయాలని జూన్ నెలలో ఎంపీ ఈటల రాజేందర్ నుంచి మంజూరు లెటర్ తెచ్చి ఇచ్చినా కమిషనర్, ఏఈ తమ విషయాన్ని పక్కన పెట్టి పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి కమిషనర్, ఏఈలు తమకు వద్దని నినదించారు. బహదూర్‌పల్లిలో అత్యధికంగా ఇంటి పన్నులు కట్టేది తామేనని, అలాంటి తమ కాలనీలో ఒక సీసీ రోడ్డు వేయడానికి ఇంత నిర్లక్ష్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ రోజు అందుబాటులో లేక పోవడం వలన తాము ఫోన్ చేసి మాట్లాడితే మరో వారం రోజులు ఆగాలని చెబుతూ, కాల యాపన చేస్తున్నాడని కమిషనర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు టెండర్లు పిలుస్తున్నాం. అందులో మీ కాలనీ రోడ్డును కూడా పెడతామని ఇప్పటి వరకు నమ్మబలికారు. కానీ టెండర్లు నిన్నటితో పూర్తి అయ్యాయ్యాయి. ఆ టెండర్లలో తమ కాలనీ పేరు చేర్చలేదని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంతో తాము ఈ ధర్నా ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందన్నారు. వారం తరువాత చూద్దాం అంటున్నారు కదా. మాకు మాత్రం ఈ అధి కారుల మీద ఏ మాత్రం నమ్మకం లేదని, వెంటనే రోడ్డు విషయంలో పునారాలోచన చేసి ఇప్పుడేనిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం స్వాధీనం

గాజులరామారం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లారెడ్డి ఆస్పత్రి ముందు సుమారు 50 సంవత్సరాల మహిళ మృతదేహం పడి ఉండగా గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్థానికులను పోలీసులు ఆరా తీయగా ఐదేళ్లుగా ఆ మహిళ ఈ ప్రాంతంలో భిక్షాటన చేస్తున్నదని చెప్పారు. ఈ మేరకు పోలీసులు కేసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యల వలయంలో బాలయ్యనగర్

చినుకు పడితే చిత్తడిగా మారుతున్న రోడ్లు

రోడ్లపై పారుతున్న మురుగు

అధికారుల చుట్టూ తిరిగినా ప్రయోజనం శూన్యం



బాలయ్యనగర్‌లో ఇళ్ల ముందు చేరిన వర్షపు నీరు

బయటకు వెళ్లలేక పోతున్నాం



వర్షం వస్తే రోడ్లపై బురద ఉంటోంది. దీంతో ఇంటి నుంచి రోడ్డుపైకి వెళ్లలేకపోతున్నాం. చిన్న పిల్లలు రోడ్డుపై జారి పడుతున్నారు. అధికారులకు చెప్పినా ప్రయోజనం లేదు.

- చిన్న, బాలయ్యనగర్

రోడ్లు నిర్మించాలి



ఇళ్ల చుట్టూ మురుగు నీరు ఉంటోంది. దుర్వాసనతో ఇళ్లలోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది, అధికారులు బస్తీలో రోడ్లు, డ్రైనేజీ పైప్‌లైన్లు నిర్మించాలి.

- కళావతి, బాలయ్యనగర్

గాజులరామారం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): చినుకు పడిందంటే బస్తీలో రోడ్లన్నీ చిత్తడిగా మారుతున్నాయి. ప్రజలు ఇళ్ల నుంచి అడుగు తీసి అడుగు వేయలేని దుస్థితి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గాజులరామారం డివిజన్‌లోని బాలయ్యనగర్ 15 ఏళ్లుగా సమస్యల వలయంలో సతమతమవుతోంది. బస్తీ వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని బస్తీ అసోసియేషన్ సభ్యులు అధికారులు, నాయకుల చుట్టూ తిరిగి వినతి పత్రాలు సమర్పించినా ప్రయోజనం ఉండటం లేదు. బస్తీలో సుమారు 4 వందల కుటుంబాలు, వెయ్యికి పైగా జనాభా ఉన్నా.. వారికి రోడ్లు, డ్రైనేజీ వంటి కనీస సదుపాయాలు కల్పించడంలో అధికారులు అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ బస్తీలో ఎక్కువగా పేదలు నివసిస్తున్నారు. చాలా మంది రోజువారీ కూలీలే. ఉదయం పనులకు వెళ్లి, సాయంత్రం ఇంటికి వచ్చే వీరు రోడ్లు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు వివిధ పార్టీల నాయకులు వచ్చి 'తమ పార్టీకే ఓటు వేయండి.. మీ బస్తీలో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం' అని హామీ ఇచ్చి వెళ్తారు తప్ప గెలిచాక తమ బస్తీ వైపు కన్నెత్తి చూడటం లేదని, వారిని కలిసి వినతి పత్రాలు సమర్పించినా ఎటువంటి ప్రయోజనం కనిపించడం లేదని బస్తీవాసులు చెప్తున్నారు. ప్రజావాణిలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో ప్రజలు సంవత్సరాలుగా ప్రధాన, అంతర్గత రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు.

వర్షపు నీటిలో కలుస్తున్న డ్రైనేజీ

బస్తీలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇళ్ల నుంచి వెలువడిన నీరు రోడ్లపై పారి దుర్వాసన వెదజల్లుతోంది. వర్షం వస్తే ఆ నీటితో కలిసి 10,15 రోజులు రోడ్లపైనే మురుగు దర్శనం ఇస్తోంది. ఈ పరిస్థితుల్లో చిన్న పిల్లలు, పెద్దలు బస్తీలోని రోడ్లపై నడవాలంటే భయపడుతున్నారు. రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులు జారి పడి పడుతున్నారు. ఈ రోడ్లపై నీరు నిల్వ ఉండటంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది జనం మలేరియా, డెంగీ వంటి వ్యాధుల బారిన పడుతున్నారు.

శ్మశానవాటికకు వెళ్లేది ఎలా?

బస్తీలో ఎవరైనా వ్యక్తులు మరణిస్తే ఈ రోడ్డు సమీపంలో ఉన్న శ్మశాన వాటికకు తీసుకెళ్లాల్సి ఉంటుంది. రోడ్లు బురదమయంగా ఉండటంతో మృతదేహాన్ని తరలించే సమయంలో చాలా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

భారీ వర్షం.. రోడ్లు జలమయం

నిజాంపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట కార్పొరేషన్ పరిధిలోని రోడ్లన్నీ శనివారం కురిసిన భారీ వర్షానికి జలమయం అయ్యాయి. వివిధ పనులు నిమిత్తం బయటకు వెళ్లేవారు, పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వచ్చేవారు నానా ఇబ్బందులు పడ్డారు. అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షంలో తడిసిపోకుండా కొందరు గొడుగులు వేసుకోగా, మరి కొందరు అట్ట ప్యాడ్‌లను నెత్తిన పెట్టుకోగా, మరికొందరు ప్లాస్టిక్ కవర్లు కప్పుకున్నారు. వర్షం ఉదయం ఒక ప్రాంతంలో వస్తే, మధ్యాహ్నం మరో ప్రాంతంలో, సాయంత్రం వేరే ప్రాంతాల్లో కురిసింది. భారీ వర్షం కారణంగా నిజాంపేట సూరారం వంటి ప్రాంతాల్లో రోడ్లపై భారీగా జామ్ ఏర్పడింది.



వర్షంలో తల తడవకుండా అట్ట అడ్డం పెట్టుకొని వెళ్తున్న మహిళ



మోకాలు లోతు నీటిలో స్కూటీపై వెళ్తున్న యువతి



బాబు తడవ కుండా నోట్ బుక్ తలకు అడ్డం పెట్టుకొని వెళ్తున్న మహిళలు



ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్

బౌరంపేటలో ఘనంగా సదర్

దుండిగల్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేటలో శుక్రవారం రాత్రి శ్రీకృష్ణ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ మాట్లాడుతూ, యాదవుల ఐక్యతను, జంతువుల పట్ల వారికి ఉన్న ఆదరాభిమానాలను కొనియాడారు. దీపావళి పండుగ తరువాత నిర్వహించుకునే సదర్‌ను యాదవులు ఎంతో గొప్పగా నిర్వహిస్తారని కొనియాడారు. వేడుకల్లో నిజాంపేట కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, యాదవ సంఘం సభ్యులు మురళీ యాదవ్, కృష్ణారెడ్డి, జీతయ్య, యాదవ్ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



రామ్‌కీ అపార్టుమెంటు ముందు రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు



మహాదేవపురం ఆంధ్రాబ్యాంక్ ముందు రోడ్డుపై నిలిచిన మోకాలు నీరు

వర్షపు నీరు వెళ్లే దారేది?

గాజులరామారం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : రోడ్లపై నిలిచిన వర్షపు నీరు వెళ్లేందుకు మార్గం లేక వాహనదారులు. పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. గాజులరామారం డివిజన్‌లోని రామ్‌కీ అపార్టుమెంటు ముందు, గాజులరామారం గ్రామం హెచ్‌పీ పెట్రోల్ బంక్, మహాదేవపురం ఆంధ్రాబ్యాంక్ సమీపంలో ఉన్న ప్రధాన రోడ్డుపై వర్షం వచ్చినప్పుడల్లా మోకాలు లోతు నీరు నిలుస్తోంది. దీంతో వాహనదారులు వెళ్లేందుకు ఇబ్బంది పడటమే కాకుండా గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకుంటున్నారు. అధికారులు రోడ్లు నిర్మించేటప్పుడు ఒక ప్రణాళిక అంటూ లేకుండా, ఇష్టానుసారంగా నిర్మించడం వల్లే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని స్థానికులు అంటున్నారు.

రోడ్డుపై గుంతను పూడ్చండి సారూ...

కుత్బుల్లాపూర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పద్మానగర్ ఫేజ్-2 చాక్లెట్ కంపెనీ మూల మలుపు వద్ద రోడ్డు ప్రమాదకరంగా మారింది. రోడ్డు చివరిలో భారీ గుంత ఏర్పడటంతో వాహనాలను మలుపుతున్నప్పుడు ఆ గుంతలో పడిపోతున్నారని స్థానికులు చెప్తున్నారు. ఇలాంటివి చిన్న గుంతలుగానే కనిపిస్తున్నప్పటికీ ఆ గుంత వల్ల అదుపు తప్పి పడిపోతే ప్రాణాలను కోల్పోవాల్సి వస్తుందని పలువురు ఆందోళన చెందుతున్నారు. అందులో ఎవరైనా పడిపోతారనే భయంతో స్థానికులు రాళ్లను పెట్టారు. నెల రోజులవుతున్నా అటుగా నిత్యం వెళ్లే అధికారులకు ఈ గుంత కన్పించకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు విమర్శిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని స్థానికులు వేడుకుంటున్నారు.

రోడ్డుపై చెత్త తొలగింపు



చెత్తను తొలగించిన దృశ్యం

కుత్బుల్లాపూర్, అక్టోబరు 25 (ఆంధ్ర జ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ మహేంద్రనగర్ నుంచి కుత్బుల్లాపూర్ గ్రామం వైపు వెళ్లే రోడ్డు పక్కన పేరుకు పోయిన చెత్త కుప్పలతో దుర్గంధం వస్తుండడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈనేపథ్యంలో ఈనెల 23వ తేదీన ఆంధ్రజ్యోతిలో 'మహేంద్రనగర్‌లో పారిశుధ్యం అస్తవ్యస్తం' శీర్షికన ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. శనివారం ఆ చెత్తను పూర్తిగా తొలగించారు. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసిన ఆంధ్రజ్యోతికి స్థానికులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

సదర్ ఉత్సవాలకు ఆహ్వానం



జగద్గిరిగుట్టలో నవంబర్ 2వ తేదీన నిర్వహించే సదర్ వేడుకలకు హాజరు కావాలని తెలంగాణ, ఏపీ రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులు రామచందర్‌రావు, మాధవ్‌లకు శనివారం హైదరాబాద్‌లో కలిసి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న సదర్ కమిటీ చైర్మన్, బీజేపీ నాయకులు జేకే శేఖర్ యాదవ్, బీజేపీ నాయకులు.

-దుండిగల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి)